క్లుప్తంగా

నాణ్యత ప్రమాణాల్లేవు



సూచనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

చేర్యాల(సిద్దిపేట): ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించటం లేదని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణ ప్లానింగ్ బాగుందని, కానీ నిర్మాణ పనుల్లో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేయాలని సూచించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఆగంరెడ్డి, రవి, శ్రీనివాస్, శ్రీకాంత్, యాదగిరి, సంతోష్‌రెడ్డి, రాకేష్, కమలాకర్, సదానందం, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పోషకాహారం అందేలా చూడాలి

– ఐసీడీఎస్ జిల్లా అధికారి శారద



సామూహిక సీమంతాలలో అధికారులు

నంగునూరు(సిద్దిపేట): గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు పోషకాహారం అందేలా చూడాల్సిన బాధ్యత అంగన్‌వాడీ సిబ్బందిదేనని ఐసీడీఎస్ జిల్లా అధికారి శారద అన్నారు. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం ముండ్రాయి సెక్టర్‌లోని అంగన్‌వాడీ స్కూళ్లలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు స్వరూప, సోషక అభియాన్ బీసీ శ్రీనివాస్, భాస్కర్, టీచర్లు లలిత, రాజేశ్వరి, శ్రీలత, విజయ, స్వరూప, కనకలక్ష్మి, పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ఆట పాట



మాట్లాడుతున్న కమిషనర్ రమేశ్ కుమార్

దుబ్బాకటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో కళాకారులు గురువారం ఆట.. పాట కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రజలు లబ్ధిపొందాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు రవి, రవీందర్, క్రాంతికుమార్, ఎల్లయ్య, భార్గవి, తిరుమలయ్య, శ్యాంసుందర్, కనకయ్య, ప్రకాశ్, హరిప్రసాద్, భిక్షపతి, పోచయ్య, రమేశ్, సందీప్ పాల్గొన్నారు.

‘ఓపెన్ స్కూల్’ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వెంకటస్వామి

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటస్వామి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదవు మధ్యలో మానేసిన వారికి, ఉద్యోగ పదోన్నతి కోసం, గృహి ణులకు చదవుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. దీనిని సద్వినియోగ పర్చుకోవాలని, 11వ తేదీలోగా అడ్మిషన్లు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, సంపత్‌కుమార్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణలో భాగస్వాములుకండి:

మిరుదొడ్డి(దుబ్బాక): అడవుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఫారెస్టు రేంజ్ అధికారి సందీప్ కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవుల సంరక్షణపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ మల్లేశం, హెచ్‌ఎంలు స్వప్నారెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ నేతగా కమలాకర్

మద్దూరు(హుస్నాబాద్): జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా దూళ్మిట్ట మండలంలోని జాలపల్లికి చెందిన చెట్కూరి కమలాకర్ యాదవ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్‌కు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందన్నారు.

భూసారాన్ని కాపాడుకుందాం

- వ్యవసాయ అధికారులు
- ఘనంగా ప్రపంచ నేల దినోత్సం
- నమూనా పరీక్షలపై అవగాహన

ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని మండలాల్లో వ్యవసాయ అధికారులు రైతులకు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. భూసార పరీక్షల ఆవస్యకత గురించి వివరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో అధికారులు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు తగ్గించి, భూసారాన్ని కాపాడుకుందామని రైతులకు పిలుపునిచ్చారు. రసాయన ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడటం వల్ల నేలలు జీవరహితంగా మారుతున్నాయని చెప్పారు. సేంద్రియ ఎరువుల వల్ల సూక్ష్మ జీవులు వృద్ధిచెంది జీవ రసాయనిక చర్యల వల్ల నేల సారం పెరుగుతుందని వివరించారు.



చిన్నకోడూరులో మట్టి నమూనాలు వివరిస్తున్న ఏఓ జయంత్



సిద్దిపేటఅర్బన్: భూసార పరీక్షల కోసం అవగాహన కల్పిస్తున్న ఏఓ శ్రీనాథ్



మద్దూరులో మాట్లాడుతున్న ఏఓ రామకృష్ణ



కొమురవెల్లి(సిద్దిపేట): రైతులతో మాట్లాడుతున్న ఏఓ వెంకట్రావమ్మ



వెంకటపూర్‌లో అవగాహన కల్పిస్తున్న ఏఓ గీత



మిరుదొడ్డి(దుబ్బాక): భూసార పరీక్షలపై వివరిస్తున్న వ్యవసాయ అధికారి

నూతన పోలింగ్ కేంద్రాల పరిశీలన

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలో నూతనంగా ఏర్పాటైన సరిరాంతండా, అంబనాయక్ తండాల్లో పోలింగ్ కేంద్రాలను బీఎల్‌పీ వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఈ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. అంబనాయక్‌తండాలో ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకపోవడంతో పంచరాయితండా, డాక్యనాయక్‌తండాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలించామని చెప్పారు. అదేవిధంగా సరిరాంతండా, బోరింగ్ తండాల్లో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భానోతు జయరాం, ఎంపీఓ గుగులోతు మోహన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీ వెంకటేశ్వర్లు

భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటామని బీఆర్‌ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో జగదేవ్ పూర్ మండలం ఇటక్యాల భూ నిర్వాసితులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ప్రస్తుతం మాట మార్చారన్నారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన పోరాడుతామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు విరాసత్ అలీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



భూ నిర్వాసితులతో వంటేరు ప్రతాప్‌రెడ్డి

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..

డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు

దుబ్బాకటౌన్: భారతరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత అందరిపైనా డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పిలుపునిచ్చారు. రాయపోల్ అంబేడ్కర్ విగ్రహంవద్ద దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమం కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కులు, రాజ్యాంగంపై అవగాహన పెంపొందిస్తూ 60రోజుల పాటు యాత్ర కొనసాగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు రాజు, లింగం, ఇంద్రకరణ్, రవి, యాదగిరి, నందు, రాములు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న డీబీఎఫ్ నాయకులు

గన్ని బ్యాగుల చోరీ

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండలంలోని భైరాన్‌పల్లిలో గుర్తుతెలియని దుండగులు రైతువేదిక తాళం పగులగొట్టి గన్ని బ్యాగులను ఎత్తుకెళ్లారు. కొనుగోలు కేంద్రంలోని నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం ధాన్యం కొనుగోలు కోసం తీసుకువచ్చిన బ్యాగులు బుధవారం రాత్రి రైతు వేదికలో ఉంచి తాళం వేశారు. గురువారం ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉండడాన్ని గమనించారు. బ్యాగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశామని నిర్వాహకులు తెలిపారు.

పత్తి కొనుగోళ్లు నిలిపివేత

హుస్నాబాద్: వ్యవసాయ మార్కెట్ పరిధిలోని నోటిఫైడ్ పత్తి జిన్నింగ్ మిల్లుల్లో శుక్రవారం నుంచి 8వ తేదీ వరకు సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్ కేంద్రాల వద్ద పత్తి ఉండటం, రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్లు బంద్ చేసినట్లు తెలిపారు. 9వ తేదీన తిరిగి కొనుగోళ్లు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

బస్సు నడపాలంటూ ఆందోళన

చేర్యాల(సిద్దిపేట): విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలంటూ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి గ్రామాల విద్యార్థులు గురువారం స్థానిక బస్టాండ్‌లో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ నాయకుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ బస్సు ప్రతిరోజు మధ్యాహ్నం 3గంటలకు వెళ్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల సమయానికి అనుకూలంగా బస్సు నడపాలని కోరారు.



డిపో ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

యోగా అద్భుత శాస్త్రం

మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేటజోన్: యోగా ఒక అద్భుత శాస్త్రమని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. కోమటిచెరువు నెక్లెస్ రోడ్‌పైన మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగా శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న సమాజంలో ఒత్తిడికి గురవుతున్న వారు యోగా, ధ్యానంతో తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం వివిధ రకాల ఆసనాలు వేశారు. కార్యక్రమంలో యోగా సొసైటీ ప్రతినిధులు సతీశ్, అశోక్, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, నరేశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న ఆశ్రిత్ కుమార్

గంజాయి రహిత జిల్లా కోసం కృషిచేద్దాం

సీఐ శ్రీనివాస్

హుస్నాబాద్/మద్దూరు(హుస్నాబాద్): గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషిచేద్దామని సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కేబీకాలనీ, ఇతర ప్రదేశాల్లో డ్రగ్స్, మత్తుపదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్‌తో గురువారం తనిఖీలు నిర్వహించారు. మద్దూరు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, ఈవ్ టీజింగ్, నూతన చట్టాలపై చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకెళ్లాన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు షేక్ మహబూబ్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



మద్దూరు(హుస్నాబాద్): విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీను

హరీశ్‌రావు అరెస్టు అప్రజాస్వామికం

- బీఆర్‌ఎస్ నేతలు
- నిరసనగా రాస్తారోకోలు

హుస్నాబాద్/దుబ్బాక/బెజ్జంకి(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట): మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. పలుచోట్ల రాస్తారోకోలు, నిరసనలు తెలిపారు. హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన రాస్తారోకోలో బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ తప్పుడు కేసులు బనాయించి హరీశ్‌రావును అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. వెంటనే ఆయను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్, మల్లికార్జున్ రెడ్డి, నారాయణ, నవీన్, డాక్టర్ రవి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దుబ్బాకలో విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. సమావేశంలో రాజమౌళి, యాదగిరి, స్వామి, భూంరెడ్డి, కిషన్‌రెడ్డి, ఖలీల్, రామస్వామిగౌడ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా బెజ్జంకిలో నిర్వహించిన సమావేశంలో బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బిగుల్ల మోహన్ మాట్లాడారు. హామీలను అమలు చేయాలని కోరిన హరీశ్‌రావును ఎదుర్కోలేకనే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాజు, మహేశ్, తిరుపతి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

‘మహాలక్ష్మి’తో పెరిగిన ప్రయాణికుల సంఖ్య

సిద్దిపేటకమాన్: రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య పెరిగిందని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్, డీఎం సుఖేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సిద్దిపేట ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జిల్లాలో ఆర్టీసీ ద్వారా 2024, నవంబర్ నుంచి ఇప్పటి వరకు 3.65కోట్ల మంది మహిళలు ప్రయాణించారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఒక రోజులో ఆర్టీసీ ద్వారా గతంలో లక్ష లోపు మాత్రమే ప్రయాణించే వారని, ప్రస్తుతం 1.60లక్షల మంది ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం సిద్దిపేట 9, దుబ్బాక 7, హుస్నాబాద్ 7, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు 13 నూతన బస్సులు తీసుకున్నారని చెప్పారు. ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీపై రైతుల నిరసన

నంగునూరు(సిద్దిపేట): వ్యవసాయ అధికారుల తప్పుడు నివేదిక వల్ల అర్హులైన రైతులకు నష్టం జరిగిందని వెంకటాపూర్ రైతులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదయ్య, రైతులు నారాయణరెడ్డి, విఠల్‌రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ విషయమై 70మందికి పైగా రైతులు నష్టపోయారన్నారు. రేషన్‌కార్డు ప్రామాణికంగా తీసుకోవడంతో ఒకే కార్డులో ఉన్న తమకు ఎక్కువ మొత్తంలో రుణాలు ఉన్నట్లు వెళ్లడైందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్‌కార్డు లేకపోవడంతో వారి కుటుంబాలకు మేలు జరిగిందని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని ఏఓ గీతను నిలదీశారు. వినతిపత్రం ఇస్తే ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి: సీపీఎం నేతలు

దుబ్బాకటౌన్: నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. దుబ్బాకలోని 15, 18వ వార్డులలో డ్రైనేజీల నిర్మాణ, మరమ్మతుల పనులను గురువారం ఆ పార్టీ నేతలతో కలిసి పశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ వార్డులో డ్రైనేజీపై స్లాబువేసి నెల రోజులు పూర్తి కాకముందే కంకర తేలిన దుస్థితి ఏర్పడిందన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా లక్షల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు, పాలకవర్గం కనీస పరిశీలన కూడా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో భాస్కర్, రాజు, మల్లేశం, లక్ష్మి, నర్సయ్య, పరశురాములు, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

మిరుదొడ్డి(దుబ్బాక): ఆరు గ్యారెంటీల అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెప్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అబద్ధపు హామీలని పేర్కొంటూ మిరుదొడ్డిలో ఇతర నాయకులతో కలిసి గురువారం ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రానున్న సర్పంచ్, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల ఎన్నికల్లో బీజేపీ కైవసం చేసుకోవడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మిరుదొడ్డిలోని 94వ బూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాన నాగరాజును ఏక గ్రీవంగా నియామకమయ్యారు. శ్రీనివాస్, దేవరాజు, అమర్, యాదగిరి పాల్గొన్నారు.

◆ తెలుగును పరిరక్షించుకుందాం

గజ్వేల్‌రూరల్: అందరం తెలుగు భాషను పరిరక్షించుకోవాలని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. భారతీయ భాషా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ‘మాతృభాష తెలుగు ప్రాధాన్యత’ అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషలోను విద్యా బోధన, అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉపన్యాస పోటీలలో విజేతలకు వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు బహుమతులు అందజేశారు.

◆ తల్లిదండ్రులు సహకరిస్తే ఉత్తమ ఫలితాలు

సిద్దిపేటఎడ్యుకేషన్: తల్లిదండ్రులు సహకారం అందిస్తే విద్యార్థులను చక్కగా తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలను సాధిస్తామని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం తల్లిదండ్రులు–అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం రోజుకు కనీసం గంట సమయాన్ని కేటాయించాలన్నారు. రాజు, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘురాజ్ తదితరులు మాట్లాడారు.

◆ మహిళల అభ్యున్నతికి కృషి



చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తోందని మెప్మా ఆర్గనైజర్ సరిత చెప్పారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలో మెప్మా మహిళలకు గురువారం రూ.కోటి చెక్కు అందజేశారు. మహిళా శక్తి క్రింద వీధి వ్యాపారులకు బ్యాంకు లింకేజీ చెక్కులు అందించారు. మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్‌తోనే యువతకు గుర్తింపు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కాంగ్రెస్ పార్టీతోనే యువతకు సరైన గుర్తింపు లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ అన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన యువజన నాయకులను గురువారం ఆయన ఘనంగా సన్మానించారు. యాదగిరి, కలీమొద్దీన్, లక్ష్మి, గోపీకృష్ణ, భిక్షపతి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, వనజ, రజిని పాల్గొన్నారు.

◆ రుణమాఫీపై రైతుల నిరసన

నంగునూరు(సిద్దిపేట): వ్యవసాయ అధికారుల తప్పుడు నివేదిక వల్ల అర్హులైన రైతులకు నష్టం జరిగిందని వెంకటాపూర్ రైతులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదయ్య, రైతులు నారాయణరెడ్డి, విఠల్‌రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ విషయమై 70మందికి పైగా రైతులు నష్టపోయారన్నారు. రేషన్‌కార్డు ప్రామాణికంగా తీసుకోవడంతో ఒకే కార్డులో ఉన్న తమకు ఎక్కువ మొత్తంలో రుణాలు ఉన్నట్లు వెళ్లడైందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్‌కార్డు లేకపోవడంతో వారి కుటుంబాలకు మేలు జరిగిందని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని ఏఓ గీతను నిలదీశారు. వినతిపత్రం ఇస్తే ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

◆ పాఠశాలల వివరాలు కోరుతూ దరఖాస్తు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మండల పరిధిలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల వివరాలు అందించాలని యూఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఎంఈఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా గురువారం దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల రవి, మధు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు వెలిశాయని, తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. శ్రావణ్, శశిధర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.